క్లుప్తంగా

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో.. టమాట 15, పచ్చిమిర్చి 40–50, బెండ 40, కాకర 50, దొండ 25, దోస 30, ఆలు 25, చామ 60, కీర 30, బీర 50, వంకాయ 30, గోకర 50, బీన్స్ 70, బీట్‌రూట్ 30, క్యాప్సికమ్ 50, క్యాబేజీ 20, క్యారెట్ 30, చిక్కుడు 60, ఉల్లి 100 (5 కేజీలు), ములక్కాయలు (3) 10, క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 20, అల్లం 150, వెల్లుల్లి 120.

ఘనంగా వాసవి మాత జయంతి



మియాపూర్: చందానగర్ డివిజన్ పరిధిలోని శిల్ప ఎన్‌క్లేవ్‌లో కాలనీలో లక్ష్మీగణపతి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం చందానగర్ వారి ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నిర్వహించిన కలష యాత్రలో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ చందానగర్ డివిజన్ అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, పబ్బా మల్లేష్‌గుప్తా, పాసుమూర్తి శ్రీనివాస్, పబ్బా శ్రీనివాస్, వర్మ శ్రీనివాస్, రోహిత్, జయకృష్ణ, జయకుమార్ పాల్గొన్నారు.

రెసోనెన్స్ విద్యార్థులకు సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న పూర్ణచంద్రరావు

మాదాపూర్: రెసోనెన్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆలిండియా జేఈఈ మెయిన్స్ 2023లో టాప్ స్కోర్‌ను సాధించారు. మాదాపూర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రెసోనెన్స్ హైదరాబాద్ కేంద్రాల డైరెక్టర్ పూర్ణచంద్రరావు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నలుగురు 100 శాతం, 46 మంది 99 శాతం కంటే ఎక్కువ స్కోర్‌తో సాధించారన్నారు. భారతదేశం నలుమూలల నుంచి 5700 మంది రెసోనెన్స్ విద్యార్థులు అడ్వాన్స్‌డ్ పరీక్ష రాయడానికి అర్హులన్నారు. హైదరాబాద్ నుంచి 750 మంది విద్యార్థులు అడ్వాన్స్ పరీక్ష రాయడానికి అర్హత సాధించారని తెలిపారు.

యూత్ కెన్ లీడ్ సదస్సు



మాదాపూర్: యువత రాజకీయాల్లోకి రావాలని, యువ తెలంగాణను నిర్మిద్దామని బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి రఘునాథ్‌యాదవ్ పేర్కొన్నారు. మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీ సాయిగార్డెన్‌లో యూత్ కెన్ లీడ్ పేరిట ఆదివారం సమ్మిట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు రాజకీయమంతా యువతరమే శాసించాలని పేర్కొన్నారు. తెలంగాణ యువతలో రాజకీయాలపై ఆశావాహ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో శేరిలింగంపల్లి నియోజక వ్యాప్తంగా యూత్ కెన్ లీడ్ పేరుతో సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం పూర్తిగా అవినీతి మయం అయిన రాజకీయాల పట్ల యువతకు ఉన్న చెడు భావనను మార్చేలా ప్రసంగించారు. ఈ సమ్మిట్‌కు భారీ యువత హాజరయ్యారు.

వివాహానికి ఆర్థికసాయం అందజేత

పటాన్‌చెరు: డివిజన్ పరిధిలోని బండ్లగూడకు చెందిన కుర్ర కమల, శ్రీరఘుల కూతురి వివాహానికి పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ రూ.10వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయమ్మ, మాజీ ఎంపీటీసీ నాగమణి, గోపాల్, కమల్, సంతోష్ పాల్గొన్నారు.

పనులు సకాలంలో పూర్తి చేయాలి

పటాన్‌చెరు టౌన్: సీసీ రోడ్డు నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్ సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆదివారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ నేతజీనగర్ కాలనీలో పర్యటించారు. అనంతరం అంబేడ్కర్ కాలనీలో చేపట్టిన నూతన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

గ్రీనరీ @ 'మనూ'

'మనూ గ్రీనరీ'కి రాష్ట్ర ప్రభుత్వ 'గోల్డెన్ అవార్డు'



పరిపాలనా భవనం ముందు..

రాయదుర్గం: పచ్చదనం..ఆహ్లాదం.. గ్రీనరీతో పాటు ఆకట్టుకునేలా పూల మొక్కలు.. సహజసిద్ధమైన వాతావరణానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయం ప్రాంగణం. ఇక్కడి వాతావరణం, పచ్చదనానికి రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లభించింది. గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో పచ్చదనాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఆహ్లాదపూరిత వాతావరణం నెలకొంది. 'మనూ'క్యాంపస్ 200 ఎకరాల స్థలంలో విస్తరించి ఉండడంతో ఇందులో గ్రీనరీ పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోని ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం క్యాంపస్‌లలో పెంచేవాటిని అధికారుల బృందం పరిశీలించి అందించిన నివేదికల ఆధారంగా అవార్డులను అందించడం ఆనవాయితీ. క్యాంపస్‌లో గ్రీనరీని ఏర్పాటు చేయడం, కొనసాగించడం, పర్యవేక్షించడం ఇంజినీరింగ్ విభాగం చూస్తోంది. దీన్ని ఈఈ నాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలోని ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తోంది. ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పడి సిల్వర్‌జూబ్లీ జరుపుకుంటున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రీనరీని పరిశీలించి అవార్డును ఇవ్వడం విశేషం.

అవార్డును స్వీకరించిన ఈఈ నాగేశ్వర్‌రెడ్డి..

- పచ్చదనాన్ని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పబ్లిక్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గోల్డెన్ అవార్డును అందించారు.
- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్‌రెడ్డి, హార్టికల్చర్ సూపర్‌వైజర్ సయ్యద్ అబ్దుల్ ఖదీర్, రైతుబంధు సమితి చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతల మీదుగా ఉర్దూ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వర్‌రెడ్డి సర్టిఫికెట్, అవార్డును స్వీకరించారు.
- ఇదిలావుండగా తెలంగాణ రాష్ట్ర ఉద్యానవన శాఖ అధికారులతో కూడిన బృందం జనవరి 23న ఉర్దూ యూనివర్సిటీ క్యాంపస్‌ను సందర్శించి గార్డెనింగ్‌ను పరిశీలించారు.
- క్యాంపస్‌లో సహజసిద్ధంగా వెలిసిన పురాతన బండరాళ్లను కొనసాగిస్తూ అంతటా చెట్లు, గ్రీనరీని ఏర్పాటు చేస్తూ ఆహ్లాదపూరిత వాతావరణం నెలకొనేలా చేస్తుండడంతో ఇది అందరినీ సహజంగా ఆకట్టుకునేలా మారింది.
- ఉర్దూ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఖాళీ స్థలంలోనే కాకుండా పలు భవనాల పరిసరాలు, ఇతర క్రీడా, ఓపెన్ ఆడిటోరియం పరిసరాల్లోనే కాకుండా ప్రత్యేకంగా పరిపాలనా భవనం ముందు ఆకట్టుకునే తరహాలో గ్రీనరీని ఏర్పాటు చేశారు.

- గార్డెన్ ఫెస్టివల్, అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్‌లో అవార్డు అందజేత
- మంత్రి నిరంజన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ
- 'మనూ'ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వర్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రీనరీకి ఏర్పాట్లు



గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయంలోని ఓ భవనం ముందు గ్రీనరీ



గచ్చిబౌలిలోని ఉర్దూ విశ్వవిద్యాలయం బోర్డు ముందు..

సిద్ధిఖీనగర్‌లో 'గడపగడపకూ బీజేపీ'



కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి ప్రాంతంలో తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఇప్పటికీ అస్తవ్యస్తంగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం గడపగడపకూ బీజేపీ కార్యక్రమంలో భాగంగా కొండాపూర్ డివిజన్‌లోని సిద్ధిఖీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ పాదయాత్ర చేస్తూ బీజేపీ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే, ప్రభుత్వం విఫలంతోనే ఒక్క వానకే కాలనీలు, బస్తీల జలమయంగా మారిపోతున్నాయన్నారు. ప్రజలు పడే కష్టాలు బీఆర్‌ఎస్ నాయకులకు పట్టవా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడగానే శేరిలింగంపల్లిలోని అన్ని కాలనీలు, బస్తీలలో ప్రత్యక్షంగా పాదయాత్రలు చేస్తూ పరిశీలించిన సమస్యలన్నీ దశలవారీగా పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆంజనేయులు, మన్యంకొండాసాగర్, ఎల్లేష్, జితేందర్, రవినాయక్, ముఖేష్, నరేష్, రాజుజైస్వాల్, రమేష్, రాజేందర్, హన్మంతు నాయక్, నవీన్‌రెడ్డి, సాగర్‌నాయక్, పృథ్వీ, పద్మ, సరోజారెడ్డి పాల్గొన్నారు.

గాలిదొడ్డిలో 'మన్ కీ బాత్'

రాయదుర్గం: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం నిర్వహించిన 'మన్ కీ బాత్ ' కార్యక్రమాన్ని గాలిదొడ్డిలోని కార్పొరేటర్ కార్యాలయంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు తిలకించారు. ఈ సందర్భంగా గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రతిష్టాత్మకంగా ప్రతి ఆదివారం నిర్వహించే మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజాదరణ పొందిందన్నారు. ఈరోజు 100వ ఎపిసోడ్ కావడంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా మారిన కార్యక్రమాన్ని పలు చోట్ల ప్రదర్శించడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు హన్మంతునాయక్, కిషన్, తిరుపతి, శివసింగ్, హరీష్‌శంకర్, ఇందిరా, సుజా, జలెందర్‌రెడ్డి, రంజిత్ పాల్గొన్నారు.

- టెలికామ్‌నగర్‌లో బీజేపీ జిల్లా నాయకులు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు, స్థానికులు పాల్గొని ప్రధాని నరేంద్రమోడీ కార్యక్రమాన్ని తిలకించారు.
- రాయదుర్గంలోని జిల్లా బీజేపీ నాయకులు మూల అనీల్‌గౌడ్ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ, అనుబంధ సంఘాల జిల్లా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



టెలికామ్‌నగర్‌లో మన్ కీ బాత్‌ను వీక్షిస్తున్న బీజేపీ నేతలు



గాలిదొడ్డిలోని కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి కార్యాలయంలో..

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

హఫీజ్‌పేట్: హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్‌లో సుమారు రూ.1.95 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఆదివారం కార్పొరేటర్‌తో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శవంతంగా కాలనీ తీర్చిదిద్దుతామన్నారు. ప్రకాష్ నగర్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు త్వరతగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ



గచ్చిబౌలి: నూతనంగా నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం సీఎం కేసీఆర్‌ను ప్రభుత్వవిప్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కలిశారు. ఆదివారం సీఎం కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. శేరిలింగంపల్లి ప్రజల పక్షాన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టాలి



ఖాజాగూడలో అక్రమ నీటిని సరఫరా చేస్తున్న ట్యాంకర్

రాయదుర్గం: ఖాజాగూడలో అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం వేసవి కాలం కావడంతో నీటి అవసరాలు పెరిగిపోయాయి. ఈ నేపథ్యంలో పలువురు ట్యాంకర్ల కొద్దీ నీటిని భూగర్భం నుంచి తోడుతూ అక్రమ నీటి వ్యాపారం చేస్తున్నారు. అధికారులు దాడులు చేసి బోర్లు తొలగిస్తున్నా మళ్లీ వాటిని పునరుద్ధరించి నీటి వ్యాపారం చేస్తూ వస్తున్నారు. ఈ విషయమై అధికారులకు వినతిపత్రాలు సమర్పించినా, ఫిర్యాదులు చేసినా నామమాత్రపు చర్యలు చేపట్టి చేతులుదులుపు కుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. జలమండలి ద్వారా నీటి సరఫరా జరుగుతున్నా ఇంకనూ నీటి అవసరాలను పూర్తి స్థాయిలో తీరాలంటే ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా తప్పనిసరిగా మారుతోంది. కానీ రాత్రింబవళ్లు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కొనసాగిస్తుండడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చర్యలు తీసుకొని అక్రమ నీటి వ్యాపారాలను అరికట్టాల్సిన అవసరం ఉంది.

నాలాలో పడిన చెట్లను తొలగించండి



నాలాలో పడిపోయిన చెట్టు

శేరిలింగంపల్లి: నాలాలో కూలిన చెట్లను తొలగించడంలో జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. లింగంపల్లి నుంచి తారానగర్ వరకు ఉన్న నాలాలో నల్లగండ్ల కూరగాయల మార్కెట్ కల్వర్టు వద్ద ఇటీవల కూలిపోయింది. దీంతో అకాల వర్షాలకు వచ్చే వరదకు చెత్తాచెదారం చెట్టు కొమ్మలకు తగలి నిలిచిపోతున్నాయి. భారీ వర్షాలు వస్తే నాలాలో వ్యర్థాలు పొరుకపోయి వరద మార్కెట్‌ను ముంచెత్తె ప్రమాదం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీహెచ్‌ఎంసీ అధికారులు సమస్య పరిష్కారానికి వెంటనే చొరవ తీసుకొని నాలాలో పడిన చెట్టు కొమ్మలను వెంటనే తొలగించేలా చర్యలు చేపట్టాలని మార్కెట్ వ్యాపారులు కోరుతున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు

రాయదుర్గం: 38 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. రాయదుర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1984–85 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా ఒక్కచోట చేరారు. మంచి చెడులు, యోగక్షేమాలన్నీ అడిగి తెలుసుకున్నారు. రాయదుర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులంతా 38 ఏళ్ల అనంతరం ఒకరినొకరు కలుసుకొని పాతజ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు బోధించి టీచర్లను సైతం గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో తరచూ సమావేశం కావాలని, తమవంతూ పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని నిర్ణయించారు. ఉపాధ్యాయులను సన్మానించారు.

అలరించిన అంతర్జాతీయ నృత్యోత్సవాలు

మాదాపూర్: కళాకారులు నృత్యప్రదర్శనలతో సందర్శకులను అలరించారు. మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ నృత్యోత్సవంలో భాగంగా ఆదివారం అర్చన మిశ్ర ఆధ్వర్యంలో పంచమ కూచిపూడి, మోహినియట్టం, భరతనాట్యం, ఒడిసి, కథక్ ప్రదర్శనలను ప్రదర్శించి అలరించారు. లక్ష్మీశంకర్ శిష్యబృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించారు. అంజు అరవింద్ భరతనాట్య ప్రదర్శనను, డాక్టర్ మైథిలి అనూప్ మోహినియట్టం, శ్రమతి ప్రీతి మహాపాత్ర ఒడిసి నృత్యాలను, వసంత్ పల్లవి, మోక్ష, అర్చన మిశ్ర కథక్‌ను ప్రదర్శించి సందర్శకులను అలరించారు.



సాంస్కృతిక కళలకు వేదిక పటాన్‌చెరు

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు: జాతీయ సాహిత్య సంబరాల ప్రారంభం.. పటాన్‌చెరు విద్యా, వైద్యం, క్రీడారంగాలతో పాటు సాంస్కృతిక కళలకు పటాన్‌చెరును వేదికగా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరులో తెలుగు వెలుగు సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ సాహిత్య సంబరాలు, సాహిత్యయాత్రను ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తా నుంచి జీహెచ్‌ఎంసీ ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతీయస్థాయి కవుల సమ్మేళనానికి పటాన్‌చెరు వేదికగా నిలవడం అభినందనీయమన్నారు. నేటి తరం విద్యా విధానంలో కళల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కవులు కళాకారుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, సీనియర్ నాయకులు నగేష్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, రాజు, తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణరావు, కవులు కళాకారులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి

మియాపూర్: మియాపూర్‌లోని ఎంఏనగర్ ఎంసీపీఐయూ పార్టీ కార్యాలయంలో పార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూల మాలలు వేసి ఎంసీపీఐయూ పార్టీ శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మైదంశెటి రమేష్ మాట్లాడుతూ.. కమ్యూనిజం త్యాగాలకు చిరునామా అని అన్నారు. భారతదేశంలో జనత ప్రజాస్వామ్యం, విప్లవం ధరించడమే లక్ష్యంగా 30 ఏళ్లుగా ఎంసీపీఐయూ నాయకత్వం కాంగ్రెస్ ఐ, నక్సలైట్స్ దోపిడీ వర్గాల చేతిలో అనేక మంది అమృతం పొందారని గుర్తు చేశారు. ఈ వారోత్సవాలు ప్రతి ఏడాది ఏప్రిల్ 24 నుంచి 30 వరకు అమర జీవులను స్మరిస్తూ వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐయూ డివిజన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్, వనం సుధాకర్, కుంభం సుకన్యా, తుకారాం నాయక్, గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్‌కుమార్, ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళీ, రాజు పాల్గొన్నారు.



కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

జిన్నారం(పటాన్‌చెరు): పరిశ్రమల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రాజయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఖాజీపల్లి పారిశ్రామిక వాడలో ఆదివారం మేడే కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో కార్మికులు మేడే ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. నాయకులు శ్రీధర్‌రావు, భాస్కర్‌రెడ్డి, రాజు, వేణుగోపాల్ పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న నాయకులు

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

పటాన్‌చెరు టౌన్: ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు, అమీన్‌పూర్ కౌన్సిలర్ ఏడ్ల రమేశ్ అన్నారు. అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడ గుట్టపై భ్రమరాంభిక మల్లికార్జునస్వామి ఆలయంలో చేపట్టిన రుద్రసహిత శతచండి యాగం ఆదివారం ముగిసింది. నిర్వాహకులు ఏడ్ల రమేశ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలనే ఆకాంక్షతో శ్రీరుద్ర సహిత శతచండి యాగం నిర్వహించినట్లు తెలిపారు.ముగింపు సందర్భంగా చండీ సప్తశతి పారాయణం, చండీ హోమంతో పాటు విద్యా శంకర భారతిస్వామి చేతుల మీదుగా మహాపూర్ణహుతి నిర్వహించినట్లు తెలిపారు.